శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రబాబునాయుడు

### వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రబాబునాయుడు అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలోని నిడుముసలి గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. వంద రోజులలో అమలు చేసిన పథకాలు గురించి వివరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో చేయగల ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అన్నారు. అక్టోబర్ 2వ తేదీ నుండి పెన్షన్‌కు అర్హులైన వారందరూ సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు దఫాలా వారీగా అమలు చేస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమైన కాలువల పూడిక తీత పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, వీరేంద్రనాయుడు, రూప్ కుమార్ యాదవ్, కమలాకర్‌రెడ్డి, చిరుమన సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్ బీజేపీ, జనసేన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 ప్రజల దార్శనిక పత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో స్వర్ణాంధ్ర 2047 ప్రజల దార్శనిక పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ 2047 సంవత్సరం నాటికి భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించాలనే లక్ష్యంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం సాధించవల్సిన ప్రగతి గురించి రూపొందించబడిన దార్శనిక పత్రమన్నారు. ప్రజలందరూ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములైతే సరైన ప్రణాళికల ద్వారా మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై పలు రకాల వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దార్శనిక పత్రంలో ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ప్రజలందరూ తమ ఆలోచనలను పంచుకుని సలహాలు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో లవన్న, సిపిఓ రాజు, జడ్పి సిఈవో కన్నమ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణకి చెక్కును అందజేసిన ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ సభ్యులు



**నెల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభావార్త -వైద్యం** విజయవాడ బుడమేరు వరద బాధితుల ఆర్థిక సహాయాన్ని నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్, పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణకు సోమవారం నగరంలోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో రూ.1లక్ష 1116 నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కొనగళ్ల శోభన్‌బాబు మాట్లాడుతూ వరద బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు తమ వంతు సాయంగా తమ ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ సభ్యులసహకారంతో సేకరించిన రూ.లక్ష 1116 నగదును చెక్కు రూపంలో మంత్రి నారాయణ ద్వారా విజయవాడ వరద బాధితులకు అందేలా సహాయం చేయడం జరిగిందన్నారు. అలాగే మంత్రి నారాయణకు బంగారు దుకాణాల సమస్యలపై వినతిపత్రాన్నిఅందించారు. ప్రధానంగా బంగారు దుకాణాల్లో ఉండే కాటాలకు ప్రతి ఏడాది ప్రభుత్వం ముద్రించడం జరుగుతుందని, దానిని ఆన్‌లైన్ ద్వారా చేయమని మంత్రికి వివరించడం జరిగిందన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి నారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆరవేటి ఫణీంద్ర, ట్రెజరర్ బోగనాథం, సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ చందోలు సతీష్, కుమార్, ఏల్చూరు శ్రీనివాసులు, సురేంద్ర, నగేష్, అయితా సుబ్బరాయుడు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు ట్రీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయండి




**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన స్వచ్చతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా నగర వ్యాప్తంగా నాటుతున్న మొక్కల సంరక్షణకు తప్పనిసరిగా ట్రీ గార్డ్‌లను వినియోగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు.స్థానిక 20వ డివిజన్ ఇందిరా నగర్,కావేరి అవెన్యూ ప్రాంతంలో మొక్కలకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రీ గార్డు లను కమిషనర్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏక్ పేడ్ మాకే నామ్ అనే ఆశయంతో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో తమ పరిధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని సూచించారు.పర్యావరణ హితం కోసం ప్రజలంతా స్వచ్ఛందంగా హరిత విప్లవంలో భాగం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్,ఈ.ఈ చంద్రయ్య,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## తిరుమల లడ్డులో కల్తీ అయిందని నిరూపించగలవా..?



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన ఈ వంద రోజుల్లో వారు చేసిన పనులు చెప్పుకునేందుకు ఏమీ లేకపోవడంతో ప్రజల్లో తప్పుదోవ పట్టించేందుకు సాక్షాత్తు ఆ తిరుమల శ్రీవారిని వాడుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. నెల్లూరు మాగుంట లేఔట్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రధానికి లేఖ రాసి చంద్రబాబు నాయుడు ఆరోపణల పై సమగ్ర విచారణ చేయండని ప్రధానికి తెలిపితే దానిపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రాంతాలు చేస్తున్నారని తెలిపారు. టిటిడి చైర్మన్ శ్యామల రావుని కీలుబొమ్మల ఆడిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు నాయుడు పథకం రచించారని ఎద్దేవా చేశారు. అబద్దాన్ని నిజం చేయాలని ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి మాటలు అధికారులు చేత చంద్రబాబు నాయుడు మాట్లాడిస్తున్నాడని తెలిపారు. 2019 నుండి 2022 వరకు ఎవరెవరు ఎంతెంత నెయ్యి పంపారు. 2022 నుండి 2024 వరకు మొత్తం నెయ్యి పంపించిన వివరాలు కావాలంటే చంద్రబాబు నాయుడుకి తెలుపుతామని అన్నింటిని పరిశీలించాలని తెలిపారు. చంద్రబాబు నాయుడుకి ఇతర ప్రభుత్వాలు పై నిందలు వేయడమే సరిపోతుందని ఆయన ప్రభుత్వంలో జరిగిన దోషాలు కనిపించే పరిస్థితి లేదు అన్నారు. కోట్ల మంది భక్తులకు సంబంధించి మనోభాలు దెబ్బ తినే పరిస్థితి తీసుకొచ్చారని తెలిపారు. గత ప్రభుత్వంలో తిరుమల లడ్డు ప్రసాదంలో అవినీతి జరిగిందనేది మీ ప్రభుత్వంలో నిరూపించగలరా అని కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఛాలెంజ్ విసిరారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసమే తిరుమల తిరుపతి దేవస్థానాలకు పవిత్రలకు భంగం వాటిల్లేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.

## వైసిపి నెల్లూరు సిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** వైసిపి నగర అధ్యక్షుడిగా నూతన బాధ్యతలు అందుకున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నగర నియోజకవర్గానికి సంబంధించి పలువురు వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. 9వ డివిజన్ నాయకులు తనుజ రెడ్డి, వెంకట్ రెడ్డి, పిచ్చిరెడ్డి, 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, బట్టేబాబు నరేందర్ రెడ్డి, బషీర్, వైసిపి విద్యార్థి విభాగం యూనియన్ నగర అధ్యక్షుడు శేష సాయి తదితరులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## మరణించిన విఆర్ఓ బదిలీ ఉత్తర్వులు

**ఆత్మకూరు, సెప్టెంబర్23ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన సి.హెచ్.నర్సింహారెడ్డికి బదిలీ ఉత్తర్వులు వచ్చాయి. ఆదివారం జిల్లాలో రెవెన్యూ అధికారుల బదిలీల ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ఓ.ఆనంద్ సి.హెచ్.నర్సింహారెడ్డిని రామస్వామిపల్లి విఆర్ఓగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విఆర్ఓ మృతి సమాచారం ఉన్నతాధికారులకు తెలియకపోవడంతోనే ఇలా బదిలీ చేశారనే వాదనలు విన్పిస్తున్నాయి. అధికారులు దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చట్టం తన పని తాను చేసుకుపోతుంది



**నెల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త- వైద్యం** కొంత మంది నన్ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలకు నేను రెచ్చిపోనని, ఆ అవసరం కూడా నాకు లేదని, చట్టాలు ఉన్నాయి వాటి పని అవి చేసుకుని పోతాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నగరంలోని 52వ డివిజన్ రంగనాయకుల పేటలోని రైలు వీధి, తదితర ప్రాంతాల్లో నారాయణ వీధి మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సమస్యలేమైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరించేలా కమీషనర్ సూర్యతేజను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన 100 రోజులు పూర్తయిన క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలకు చేసిన మేలేంటో తెలియజేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పరిపాలన ఉంటుందన్నారు. తిరుమల లడ్డు విషయంలో వాడాల్సిన నెయ్యి కాకుండా వేరే నాటిని వినియోగించారని ల్యాబ్‌ల్లో టెస్టులు చేయించి ప్రత్యేకంగా ప్రభుత్వం ద్వారా సిట్ వేయించి విచారణ చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రజా స్వామ్యంలో ఉన్న ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో చట్టాలు చేసిన తర్వాత ఇచ్చే జీవోలకు అనుగుణంగా పని చేయాల్సి ఉంటుందని, ఇది ఎవరికైనా వర్తిస్తుందని చెప్పారు. అయితే పిచ్చి తుగ్లక్ పాలన చేసిన జగన్ తమకు వ్యతిరేకంగా 13 జీవోలు ఇచ్చిందని, కానీ ఆ విషయమై కోర్టుకు వెళ్లడం తమకు న్యాయం జరిగిందన్నారు. చట్టపరంగా నిర్వహించే ఎవరైనా ఎలాంటి సంస్థలనైనా, ఇనిస్టిట్యూట్‌లనైనా నడుపుకోవచ్చని తెలిపారు. గతంలో వారు ఎలా వ్యవహారించినప్పటికి ప్రస్తుతం మనం ఎలాంటి కుట్ర ద్వేషాలు లేకుండా ఉండాలని తానెప్పుడు టీడీపీ శ్రేణులకు సూచిస్తునానన్నారు. స్వచ్ఛమైన నెల్లూరును ప్రశాంతంగా అభివృద్ధి చేసి చూపించడమే తన ధ్యేయమని తెలిపారు. ఈ విషయంలో మా వాళ్లంతా నాకు వ్యతిరేకమని, సార్ వాళ్లు గతంలో అలా చేశారు, మీరేంటి సార్ ఇలా చెబుతున్నారని అడిగినా.. అలాంటి వాటికి తాను దూరంగా ఉండటంతో పాటు ప్రశాంత వాతావరణంలో నెల్లూరును ఉంచుతూ అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మా వాళ్లందరికి చాలా బోధించానన్నారు. జిల్లాలో ఉన్న ప్రజలందరి బాధ్యత నాపై ఉందని తెలిపారు. సింహపురం ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. వారి అభిష్టం వమేరకు గతంలో తాను పర్యటించని ప్రదేశాల్లో ప్రస్తుతం తిరుగుతూ ప్రజలకు ఏమి కావాలో ఆ పనులను వెంటనే చేయించేలా అధికారులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో ప్రధానంగా డ్రైనేజీల్లో సిల్ట్ తీయించామని ప్రజలు కోరడంతో ఆ మేరకు చర్యలు చేపడుతున్నామన్నారు. అసలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయి ఉంటే ఇలాంటి సమస్యలే ఉండవన్నారు. 2014 -19 టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.550 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి శ్రీకారం చుట్టి దాదాపు 90శాతం మేర పనులు పూర్తి చేయించామని , కానీ గత ఐదేళ్లలో చెత్త పరిపాలన చేసిన వైసీపీ మిగిలిన 10 శాతం పనులు చేపట్టలేకపోయిందని మండిపడ్డారు. అండర్ గ్రౌండ్‌ను సైతం అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేస్తామని,ఆ మేరకు అర్బన్ అధారిటి నుంచి రూ.15 కోట్లు తాగునీటి పథకం కోసం మరో రూ.3 కోట్ల నిధులు చెల్లించామని, మంత్రి తెలియజేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేయడంతో అభివృద్ధి పనులు చేసేందుకు వీలు కావడం లేదని తెలిపారు. కేంద ప్రభుత్వం నిధులకే కాకుండా ప్రజలకు సంబంధించిన రూ.36 వందల కోట్ల నిధులను జగన్ వాడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉన్న కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పున:ప్రారంభిస్తున్నామని అన్నారు. పేదొడికి రూ.5లకే అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం వచ్చాక పున:ప్రారంభించామన్నారు. పిచ్చి తుగ్లక్ జగన్ అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రకూటమి ప్రభుత్వం వచ్చాక రద్దు చేశామన్నారు. విజయవాడలో వచ్చిన వరదలను కేవలం పది రోజుల్లో క్లియర్ చేయించిన ఘతన ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. రాష్ట్రంతో పాటు విదేశాల్లో కొనియాడుతున్నారని చెప్పారు. ప్రజల నమ్మకం మేరకు సుపరిపాలన అందించడం ఒక్క చంద్రబాబునాయుడుకేదక్కిందని అన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ పై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపొందించడానికి స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు. జిల్లా స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమం పై ఈ నెల 25వ తేదిన అన్ని పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించాలని ఆయన చెప్పారు. జిల్లాలో నిర్వహించే స్వర్ణాంధ్ర 2047 విజన్ గ్రామ సభల్లో అధికారులను ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ క్యూఆర్ కోడ్‌ను ప్రతి ఒక్కరు స్కాన్ చేసి దానిలో సమాచారాన్ని పొందు పరచాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యక్రమం పై ఫీడ్ బ్యాక్ తీసుకుని క్యూఆర్ కోడ్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర 2047 విజన్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు అర్జీలు రాసుకోలేక వారికోసం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉచితంగా అర్జీలు వ్రాయటానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. దీనివల్ల అర్జీదారులకు ఇబ్బంది లేకుండా కలెక్టరేట్‌లోనే ఉచితంగా అర్జీలు రాయించుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అంర్జీలను సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు రీఓపెన్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 343 అర్జీలు వచ్చాయన్నారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, సిపిఓ ఎస్. రాజు, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, జిల్లా పంచాయితీ అధికారి సుస్మితారెడ్డి, జిల్లా పరిషత్ సిఈవో కన్నమనాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## వాళ్లని ఢీకొనే అంత సినిమా నీకు లేదు

### నమ్మకం, విశ్వాసాల గురించి మాట్లాడే అర్హత నీకుందా..?

### జనసేనలోకి కార్పొరేటర్‌లను పొమ్మని చెప్పింది నువ్వు కాదా



**నెల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ వీపీఆర్‌లను ఢీకొట్టే దమ్ము, అంత సినామా కూడా నీకు లేదనే సంగతి నాకు తెలుసు అని డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదర్‌పై ధ్వజమెత్తాడు. సోమవారం నగరంలోని బృందావనంలో ఉన్న ఆయన కార్యాలయంలో రూప్‌కుమార్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మంత్రిగా ఉన్నప్పుడే నువ్వు ఎవరిని ఏమి పీకలేకపోయావని, మరి ఇప్పుడు ఏం పీక్కుంటావో పీక్కోమని మండిపడ్డాడు. మీ అంతు చూస్తా అంటున్నా అనిల్ రా ఇప్పుడు నీ సత్తా ఏమిటో చూపించమంటూ రూప్ సవాల్ విసిరారు. నువ్వు ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడే నిన్ను ఢీకొట్టామని, అప్పుడే నువ్వు మమ్మల్ని ఏమి చేయలేకపోయావ్, ఇక ఇప్పుడేం చేస్తావంటూ ఎద్దేవ చేశారు. నువ్వు అధికారంలో ఉన్నప్పుడే మా వెంట నడిచారని అనేక మందిని ఇబ్బందులకు గురిచేశావని గుర్తు చేశారు. టీడీపీ కార్యాలయాలపైన దాడులు చేసేలా చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. అనిల్ పీఏ, పీఏలాగా వ్యవహారించి ఉంటే బాగుండేదని, పీఏ రాజకీయ నాయకుడి అవతారం ఎత్తడం వల్లే అనిల్‌కుమార్ యాదవ్ సస్పెండ్ కావాల్సి వచ్చిందని రూప్ కుమార్ అన్నారు. అవినీతికి, లంచాలకు కేరాఫ్ అడ్రస్ అయిన అనిల్ కుమార్ యాదవ్ నోరులేని మూగజీవాలను పెంచే పశువుల సంత వద్ద కూడా లంచాలు తీసుకున్న దరిద్రుడు అనిల్ కుమార్ యాదవ్ అని విమర్శించారు. కార్యాలయంలో 15 సంవత్సరాలు కష్టపడి పని చేసి నీ కాళ్లు ఒత్తి, నీకు అన్నం పెట్టిన దళిత వ్యక్తి బిడ్డకు షిఫ్ట్ ఆపరేటర్ పోస్టు అడిగితే ఇస్తానని చెప్పి రూ.7లక్షలకి అమ్ముకున్న ఘనుడు అనిల్ కుమార్ యాదవ్ అని వెల్లడించాడు. రాజకీయంలో నేను పీహెచ్‌డీ చేశా, కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కార్పొరేటర్‌లను గెలిపించేందుకు ఎన్ని కష్టాలు పడ్డామో డబ్బు ఎక్కడి నుంచి తెచ్చాము నాకు తెలుసునని, ఓ పెయింటర్, ఉప్పు అమ్ముకునే వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అప్పుడు పని చేసే ప్రతి ఒక్కరు కష్టపడితే అనిల్ అప్పుడప్పుడు వచ్చి మాట్లాడి పోయేవాడన్నాడు. ఈ జిల్లాలో నీ లాగా వెన్నుపోటు వీరుడు, అవినీతి పరుడు ఎవరు లేరని, ఏదో పొడుస్తా పొడుస్తా అంటున్నావు కదా నికార్సైన రాజకీయ నాయకుడవైతే ఇప్పుడు నెల్లూరులో రాజకీయం చేయ్ అంటూ మరోసారి సవాల్ విసిరారు. నీకు కనీసం జిల్లాలో ఇన్‌చార్జీ పదవి కూడా దక్కలేదని ఎద్దేవ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన మొదటి వ్యక్తి నీవేనని సిటీలోని కార్పొరేటర్‌లను జనసేన పార్టీలోకి వెళ్ళమని మద్రాసు పిలిపించుకుని చెప్పిన విషయం నిజం కాదా అంటూ అనిల్ కుమార్ యాదవ్‌ని ఘాటిగా ప్రశ్నించాడు. కక్ష సాధింపు చర్యల గురించి మాట్లాడే అర్హత అనిల్ కుమార్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు అనేక మందిపై అక్రమ కేసులు పగ సాధించిన విషయాన్ని రూప్ కుమార్ యాదవ్ మరోసారి గుర్తు చేశారు. అవినీతి విషయంలో ఆయన సొంత చెల్లి భార్య కంటే కూడా అనిల్ కుమార్ యాదవ్ చేసిన అవినీతి అక్రమాలు నాకు భాగా తెలుసు అంటూ రూప్ కుమార్ యాదవ్ అనిల్ కుమార్ యాదవ్‌ని హెచ్చరించాడు. విధి లేని పరిస్థితుల్లో ఆయన చేసిన పనులను బయట పెట్టలేకపోతున్నానంటూ రూప్ కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. నా చిన్న నాటి మిత్రుడు మామా మామా అని పిలిచే ఖలీల్ అహ్మద్ నా దగ్గరకు వచ్చాడని, ఖలీల్‌కి అనిల్ కుమార్ చెప్పిన మాట వింటే నిన్ను నట్టేటట్టు ముందు చేస్తానని చెప్పడం జరిగిందని అన్నారు. నేడు అనిల్ మాట వినడంతో డిప్యూటీ మేయర్ పదవి, కార్పొరేటర్ పదవి, ఇన్‌ఛార్జీ పదవి పోయి రోడ్డున పడ్డాడని ఆయన తెలిపాడు. అనిల్ ఇది నువ్వు మైనార్టీల మీద చూపించే కపట ప్రేమ అని అన్నాడు. అనిల్ మాటకు ముందు మైనార్టీలు, మైనార్టీలు అంటావే ఒకటికి రెండు సార్లు కార్పొరేటర్‌గా పనిచేశాడు, డిప్యూటీ మేయర్‌గా పనిచేశాడు ఇన్‌చార్జీగా ఉండేందుకు ఖలీల్ అహ్మద్‌కు అర్హత లేదా అంటూ ప్రశ్నించాడు ప్రసన్న కుమార్‌రెడ్డిని, కాకాణి గోవర్ధన్‌రెడ్డిని, రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని, మేకపాటి విక్రమ్‌రెడ్డిని వీళ్లందరిని ఎందుకు తీయలేదని, నా చిరకాల మిత్రుడు ఖలీల్ అహ్మద్‌ను ఎందుకు ఇన్‌ఛార్జీ దపవి నుండి తొలగించి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డికి బాధ్యతలు అప్పచెప్పారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైనార్టీ సోదరుల్లారా ఒక్క సారి ఆలోచించండి, ఎవరు నిజంగా పని చేస్తారో.. ఎవరు కపట ప్రేమ చూపిస్తారో ఒక్క సారి ఆలోచించండన్నారు. ఈ జిల్లాలో వైసీపీ తుడిచిపెట్టుకోవడానికి ప్రధాన కారణం అనిల్ కుమార్ యాదవ్ అని ఉద్ఘాటించారు.

## పేద వర్గాల భవిష్యత్ పట్ల భరోసా పెరిగింది

### పేదవారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**కందుకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** భవిష్యత్ పట్ల ప్రజలకు భరోసా ఏర్పడేలా ప్రభుత్వం పని చేస్తోందని, పేదల ఇళ్లల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు సంతృప్తికర పాలనందుతోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మోపాడు గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్న ఇది మంచి ప్రభుత్వమన్నారు. ఇదిమ ంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమ అందిందచేందుకు 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలతో అనిపించుకుంటోం దన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసి కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ఆరు హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5లకే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే పింఛన్లు పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకులు కే.కుసుమకుమారి, గ్రామ టీడీపీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షులు రావుల రవి, నెల్లూరు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులు రావుల రవి, నెల్లూరు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులు తన్నీరు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ నాయకులు బోడపాటి నరసింహం, తోకల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడడమే లక్ష్యం- మంత్రి ఆనం



**ఆత్మకూరు, సెప్టెంబర్23ప్రభాతవార్త:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను కాపాడడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఅలఘ నాథస్వామి ఆలయ సంప్రోక్షణ పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూగత ఐదురోజులగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతిన్నది వాస్తవమని, దీనికి కారణం గత ప్రభుత్వ పాలకులే అన్నారు. తిరుమలలో 2022నుంచి టెండర్ నిబంధనలు తుంగలో తొక్కి గత ప్రభుత్వ పాలకులు ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు. మూడేళ్ళ అనుభవం ఉన్న కంపెనీలకు టెండర్లు ఇవ్వాల్సి ఉన్నా ఆనిబంధనలను పక్కనపెట్టి ఏడాదిలో ఉన్న కంపెనీలకు టెండర్లు ఇచ్చారన్నారు. భక్తులు పరమ పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డు ప్రసాదంలో ఉపయోగించే అన్ని ఆహార పదార్థాలు నాణ్యతలేనివి వినియోగించారన్నారు. రోజుకి టిటిడిలో 15వేల కేజీల నెయ్యిని ఆహారపదార్థాల తయారీకి వాడాల్సి ఉందని, వివిధరాష్ట్రాల్లోని డెయిరీల ద్వారా సుమారు 35500ఆవుల నుంచి ఒక్కొక్క ఆవవు నుంచి రోజుకి10లీటర్ల పాలు వస్తేనే ఈనెయ్యి తయారవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈనెలక్కలను పట్టించుకొనకుండా నిబంధనలు లేకుండా క్వాలిటీ చెక్ లేకుండా ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేకుండా ఇష్టానుసారంగా టెండర్లు ఇచ్చారని గత ప్రభుత్వ పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డుతయారీలో వాడే నెయ్యిలో వివిధ జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ఈఘటనపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించారని త్వరలోనే నివేదికలు సిఎంకు అందిస్తామన్నారు. కిలో 550రూపాయలు ఉన్న ఆవు నెయ్యి 300రూపాయలకు ఇస్తామంటే ఆ నాణ్యతా ప్రమాణాలను చూడకుండానే ప్రసాదంలో వినియోగించారన్నారు. భక్తులను దోపిడీ, మోసం చేయడమే లక్ష్యంగా గత ప్రనభుత్వ పాలన కొనసాగిందన్నారు. తిరుమలలో జరిగిన అపచారం నుంచి మన్నించమని భగవంతుడిని ప్రార్థిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో మహా సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను వెంకటగిరి పోలేరమ్మను దర్శించుకొని ఈ ఉపద్రవం నుండి కాపాడాలని వేడుకుంటానని, తిరుమల శ్రీవారిని దర్శించుకొని ఇంకా ఏమైనా తప్పులు జరిగాయా అని అధికారులతో చర్చిస్తామన్నారు. తిరుమల ఆలయ పవిత్రతను కాపాడడమే లక్ష్యంగా ప్రక్షాళణకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు.

## పేరారెడ్డిపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు



**ఆత్మకూరు, సెప్టెంబర్23ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లిలో సోమవారం సిడిపిఒ పి.సునీలత ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు శాసన సభ్యులు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఆయన అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనా స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం గర్భవతులకు ఏర్పాటు చేసిన శ్రీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొని గర్భవతులను దీవించారు. అనంతరం సిడిపిఒ సునీలత ఆత్మకూరు ఐసిడిఎస్ కార్యాలయానికి ప్రహరీగోడ నిర్మించాలని కోరగా తాము పరిశీలిస్తామని మంత్రి ఆనం తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు భవన నిర్మాణాలను కూడా త్వరలో పరిశీలిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, నారాయణమ్మ , అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపటి నుండి పొలం పిలుస్తుంది



**సీతారామపురం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**రేపటి నుండి సీతారామపురం మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి చెన్నారెడ్డి సోమవారం కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రైతులకువ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు రైతులకు నూతన సాంకేతిక పద్దతులను తెలిపి వారికి సంబంధించిన పొలాల సంరక్షణ తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి వచ్చే విధంగా చేపట్టాల్సిన మెళుకువలపై సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులుసద్వినియోగం చేసుకో వాలని కోరారు. మంగళవారం ఉదయం పబ్బులేటిపల్లి పంచాయితీ,సాయింత్రం చిన్ననాగంపల్లి, గ్రామా లలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ప్రజాప్రతినిదులు ,రైతులు ఈకార్యక్రమంలో పాల్గోనాలని కోరారు.

## టాక్టర్ డీకొన్న బైకును ఇద్దరు మృతి.

**కలిగిరి,శప్టెంబర్23,ప్రభాతవార్త :** కలిగిరి మండలం పరికోట సమీపంలో ఇసుక టాక్టర్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. పోలీసులుప్రత్యక్ష సాక్షలు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జలదంకి మండలం రామస్వామిపాలెంకు యెందిన వి.మాల్యాద్రి, వి. శ్రీనివాసులు వారు శిద్దన కొండూరునుండి స్వగ్రామానికి వెళ్తుండగా శిద్దనకొండూరు రూటున వెళ్లే ఇసుకటాక్టర్ ఎదరుగా వస్తున్న బైకును డీకొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న మాల్యాద్రి, శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందారన్నారు. విషయంతెలుసుకున్న పోలీసులు సంగటన స్తలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు యస్ఐ ఉమాశంకర్ తెలిపారు.

## రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వం



**చేజర్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** రాష్ట్రంలోప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు కాకివాయి గ్రామ సర్పంచ్ కొమ్మి సుబ్బానాయుడు తెలిపారు .ఈ సందర్బంగా సోమవాం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగ ంగా ఇంటింటికి తిరుగుతు అధికారులతో కలిసి కరపత్రాలను పంపీణి చేశారు.అనంతరం ఆయన మాటా ్లడుతు వంద రోజులు ఎన్‌డిఎ కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షే మపథ కాలతో ప్రజలచేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటున్నారని అన్నారు. గ్రామంలో వంద రోజుల పాలన గురించి వివరిస్తు ఇంటింటికి తిరిగి సంక్షేమపథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,పంచాయితీ కార్యదర్శులు ఎస్‌కెదౌలత్, ప్రశాంతి , సచివాలయ సిబ్బంది నీవన్, వెంకటేశ్వర్లు,పాల్గోన్నారు.

## పేద విద్యార్థి నేహశ్రీ చదువుకు 20 వేలు ఆర్థిక సహాయం



**కావలి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** కావలి పట్టణ పాతవూరుకు చెందిన జలదంకి మోహన్‌రావు మనుమరాలు వేముల వెంకట నూతన నేహశ్రీ చదువు కోసం ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, కావలి మాజీ వైసిపి కౌన్సిలర్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కావలి పట్టణ ఎవిఎస్ కళ్యాణ మండపం వద్ద ఈ పేద విద్యార్థిని చదువుకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైశ్య నేతలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన ఎంఇవో గోవిందయ్య



**కావలి రూరల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** కావలి పట్టణం క్రిస్టియన్‌పేట 6వ లైన్‌లో వున్న మున్సిపల్ ప్రైమరీ పాఠశాలను విజిటి ంగ్‌లో భాగంగా సోమవారం కావలి మం డల విద్యాశాఖాధికారి-1 బండి గోవిం దయ్య సందర్శించారు. ఈ సందర్బంగా పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమా వేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యకు బోధించే విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకాన్ని గమనించి తగిన సూచనలు ఇచ్చారు. విద్యార్థులతో ముచ్చటించి ఏ విధమైన వస్త్రాలు ధరించాలి, పరిశుభ్రంగా ఏ విధంగా వుండాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తి



**చేజర్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** వందరోజుల కూటమి పాలన పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు కొమ్మి రమేష్‌నాయుడు తెలిపారు.ఈ సందర్బంగా సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్ళి వంద రోజుల పాలన వివరిస్తు ఇంటింటికి అధికారులతో కలిసి కరపత్రాలు పంపీణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడు ప్రజలకు సంక్షేమపథకాలను అందిస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పయనింప చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు అన్నా క్యాంటిన్ల ద్వారా 5 రూపాయాలకే బోజనం ఏర్పాటు చేసి ఆకలి తీర్చగలిగేరని తెలిపారు.సంక్షేమపథకాలను గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వివరించడం జరిగింది .ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు నెలకొండ శ్రీనివాసులునాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## నేడు రైతులకు పొలం పిలుస్తుంది

**చేజర్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్ల ,మడపల్లి గ్రామాలలో ఉన్న రైతులకు పొలం పిలుస్తొంది అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో పేర్కున్నారు. ఈ సందర్బంగా వ్యవసాయం సాగుచేసుకునే రైతులు పొలం పిలుస్తొంది కార్యక్రమంలో పాల్గోని వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించి రైతుల లాభాలు పొందే విధంగా ఈ సమావేశంలో రైతులు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తిరుమల లడ్డు కలుషిత ప్రచారంపై వాస్తవాలు బయటపెట్టాలి నేడు

### బ్రాహ్మణ మహాసంఘం మౌన ప్రదర్శన



**కావలి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** తిరుమల మహాప్రసాదం లడ్డు కలుషిత ప్రచారంపై వాస్తవాలు బయటపెట్టాలని కావలి బ్రాహ్మణ మహాసంఘం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ సంఘం నేతలు పాల్గొని మాట్లాడారు. లడ్డుకు సంబంధించి సరైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కావలిలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు దక్షిణంపేట రామాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు మౌన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాప్రసాదం లడ్డు విషయంలో తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా, కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా హిందువులు అందరం ఈ మౌన ప్రదర్శనలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. మహాప్రసాదమైన తిరుమల లడ్డులో అపరాదాలు జరిగి వుంటే ఎంతటి వారినైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కావలి బ్రాహ్మణ మహాసంఘం అధ్యక్షులు పి.వి.ఎస్. ప్రసాద్, మాజీ కౌన్సిలర్, డిఎల్‌వో బిట్రగుంట శివప్రసాద్, శేషగిరిరావు, శ్రీనివాసులు, ఎన్.మధుసూదనరావు, మల్లికార్జున, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## నిర్లక్ష్యం వహించిన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్.మల్లి డిమాండ్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** పాము కాటుకు గురైన గిరిజనుడికి వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహించిన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్ సెల్ సందర్బంగా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ బోగోలు మండలంలోని అల్లిమడుగు గిరిజన కాలనీకి చెందిన బొచ్చు శంకర్ అనే యువకుడు ఈనెల 3వ తేదిన పాము కాటుకు గురై కోవూరుపల్లి ఆసుపత్రికి రాత్రి 9.30 గంటలకు తీసుకొని పోగా అప్పటి నుండి కనీసం ఇందిరమ్మ అనే వైద్యురాలు వైద్యం చేయకుండా ఒకటిన్నర గంటల పాటు ఆలస్యం చేసి పాముకాటుకు, తేలుకాటుకు, కుక్కకాటుకు మందులు లేవు కాబట్టి కావలికి తీసుకొని వెళ్లాలని సూచించారని తెలిపారు. ప్రథమ చికిత్స చేయకుండా నిర్లక్ష్యం వహించడం వలన బొచ్చు శంకర్ యువకుడు అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. వైద్య అధికారులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు లేవని కావలికి తీసుకొని పొమ్మని లేకుంటే నెల్లూరుకు పొమ్మని చెపుతూ జాప్యం చేయడం వలన మధ్యలోనే గిరిజనుల ప్రాణాలు పోతున్నాయని తెలిపారు. కనీసం ప్రాథమిక చికిత్స కూడా చేయడం లేదన్నారు. కావలి ఏఎన్ఎంలు కూడా చేయి పట్టుకోవడం లేదన్నారు. నెల్లూరుకు తీసుకుని పొమ్మని చెబుతున్నారని తెలిపారు. కోటి 50 లక్షల జీతాలు తీసుకుంటూ ఏరియా వైద్యశాలలో ప్రథమ చికిత్స చేయడం లేదని వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బొచ్చు శ్రీనమ్మ (మృతుని భార్య), బొచ్చు సుబ్బమ్మ, జరుగుమల్లి విజయరత్నం, ఎనమాల పోలయ్య, దళిత నాయకుడు అనేక మంది మహిళలు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద స్వామీజీలు ధర్నా



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతార్త :** తిరుమలలో లడ్డూలో జంతువుల అవశేషాలు కలిపి అపవిత్రం చేయడమే కాకుండా ఆ అపవిత్ర లడ్డులను అయోధ్య రామునికి పంపించి మరింత అపచారానికి బడికట్టారు. ఆ నీచులను శిక్షించేందుకు సిబిఐ చేత దర్యాప్తు జరిపించాలని స్వామీజీలు సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తిరుమల లడ్డులో కాసులకు కక్కుర్తి పడో లేదా హిందువుల మనోభావాలు దెబ్బతియాలని కుట్రపూరితంగా జంతువుల అవశేషాలు కలిగిన కొవ్వును కలపడం క్షమించరాని నేరం. గత వైసిపి పాలనలో జరిగిన ఈ అపవిత్ర ఉదంతం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే కోట్లాదిమంది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుమలలో నెయ్యి కల్తీని సమర్ధించేలా మాట్లాడడం ఆయన పరమత విధానాన్ని బయటపెడుతుంది. తిరుమలలో ప్రసాదాన్ని అపవిత్రం చేయడమే కాకుండా అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈ లడ్డులను అయోధ్యకు పంపించి మరింత అపచారానికి వైసిపి హయాంలోని పాలకమండలి వైసిపి ప్రభుత్వం మరిన్ని అపచారానికి పాల్పడింది. తిరుమల ఆలయంలో కల్తీ నెయ్యి దోషాన్ని తొలగించేందుకు శుద్ధి చేసినంత మాత్రాన గాయపడిన హిందువుల మనుసులు, శ్రీవారి భక్తుల హృదయాలు శాంతించవు. ప్రభుత్వాలు రాజకీయ ఒత్తిడితో ఇతర మతస్తులను పాలక మండల సభ్యులుగా నియామకం చేయడం ఉద్యోగాలలో నిమామకం చేయడం కూడా ఆలయ పవిత్రతను దెబ్బతిస్తుంది. తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసిన సంఘటన పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఇంత వరకు దర్యాప్తు కొరకు కేసులు నమోదు చేయకపోవడం మాకు సంతృప్తికరంగా లేదు. తతిరఉమలలో అపవిత్రం చేసిన నీచులందరినీ గుర్తించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తు అవసరం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిబిఐ దర్యాప్తు కోరాలని నెల్లూరులో స్వామీజీలమైన మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద స్వామీజీలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రామాయణం మహేష్ స్వామి, దయానంద స్వామి, శ్రీ రామానందగిరి స్వామి, శ్రీ శ్యామానంద స్వామిలు, శ్రీ రాజరాజేశ్వరి రంగనాథ భక్తమండలి సభ్యులు మెంటా రామ మోహన్ రావు, బిజెపి నేతలు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, మిడతల రమేష్, కందికట్ రాజేశ్వరమ్మ కరణం సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే కాకర్ల ట్రస్ట్ లక్ష్యం



**వింజమూరు,సెప్టెంబర్23ప్రభాతవార్త:** నిరుపేదల ఆకలి ని ఎన్ని కష్టాలు ఎదురైనా దీక్షలా కొనసాగించడమే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. స్వయంగా ప్రవీణ క్యాంటీన్‌కు వచ్చిన వారికి అన్నం వడ్డించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలను మెచ్చి ఎన్ఆర్ఐ డాక్టర్ ఎ.సాంబశివరావ్ , ఆయన సతీమణి సావిత్రిలు క్యాంటీన్ నిర్వహణకు 4లక్షల రూపాయల విరాళాన్ని అందించారని వారి సేవా హృదయానికి ట్రస్ట్ రుణపడి ఉంటుందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అనేక సేవాకార్యక్రమాలను చేపడుతుందన్నారు. పేదలకు సమయానికి పట్టెడు అన్నం పెట్టడం తమ అదృష్టమన్నారు. ఎంతోమంది సాధువులు, సన్యాసులు, బిచ్చగాళ్ళు, పేదలు వస్తూ అన్నక్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.5రూపాయలు చెల్లించి ఆకలి తీర్చుకుంటున్నారన్నారు. ఈక్యాంటీన్ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, చేబ్రోలు వసంతకుమార్, సాంబయ్య, ఎంపిటిసి సభ్యురాలు భవాని, నాయకులు వాణి, ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు



**వింజమూరు,సెప్టెంబర్23ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నియోజ కవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు జోరుగా సాగాయి. ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, స్థానిక ప్రధానోపాధ్యా యులు సి.హెచ్.మాలకొండయ్య లు ఆటల పోటీలను ప్రారంభించారు. నియోజకవర్గ ఆటల పోటీల్లో సీనియర్ బాలుర అండర్ 17 భాగంలో 100మీటర్ల పరుగుపందెంలో శశిమహీధర్ గండిపాళెం, బి.హర్షిత్ గండిపాళెం , ఇ.చరణ్ వింజమూరు, 200మీటర్ల పరుగుపందెంలో జె.హర్షవర్ధన్,గండిపాళెం, బి.నగేష్ -వింజమూరు, ఎల్.చరణ్‌తేజ-వింజమూరు, 400మీటర్ల పరుగు పందెంలో సి.హెచ్.కుమార్, పి.రాహుల్ -గండిపాళెం, ఎం.మధు-వింజమూరు , 800మీటర్ల పరుగుపందెంలో ఇ.చరణ్‌తేజ్-గండిపాళెం, బి.జయచంద్ర-వింజమూరు, 1500మీటర్ల పరుగు పందెంలో వరుణ్‌తేజ్, రూపేష్-గండిపాళెం, మునితేజ-వింజమూరు, 3000మీటర్ల పరుగుపందెంలో కె.అవినాష్-గండిపాళెం, షాట్‌పుట్ పోటీల్లో జె.వివేక్ -సోమవరప్పాడు, సి.హెచ్.ఆనంద్-కలిగిరి, బి.అవినాష్-సిద్ధనకొండూరు, ఇస్క్రతో పోటీల్లో జె.వివేక్-సోమవరప్పాడు, ఐ.మహేంద్ర-కొండాపురం, ఎ.మనోహర్-అయ్యావారిపల్లి విద్యార్థులు విజయం సాధించారు. అండర్ 17 బాలుర విభాగంలో జావలిన్‌త్రో పోటీల్లో పి.మహేష్, వంశీకృష్ణ-వింజమూరు, వి.అవినాష్-సిద్ధనకొండూరు, లాంగ్‌జంప్‌లో ఎ.శశిమహీధర్-గండిపాళెం, వి.సందీప్-విరువూరు, టి.భానుప్రకాష్-కొండాపురం, హైజంప్ విభాగంలో పి.అమన్-వరికుంటపాడు, సి.హెచ్. కుమార్ -గండిపాళెం, టి.మహేష్-సిద్ధనకొండూరు, ట్రిబుల్‌జంప్ విభాగంలో పి.అమన్-విరువూరు, వి.సందీప్-విరువూరు, టి.భానుప్రకాష్-కొండాపురం, 400మీటర్ల రిలే విభాగంలో ఎ.శశిమహీధర్-ఉదయగిరి, పి.రాహుల్, టి.దివ్యతేజ, పి.హర్షిత్, పి.మధు, వింజమూరుకు చెందిన బి.గణేష్, పి.భానుప్రకాష్, పి.హేమంత్, సీనియర్ గాల్స్ అండర్ 17విభాగంలో 100మీటర్లు బి.ప్రసన్న-కొండాపురం, పి.నవ్యశ్రీ -కలిగిరి, కె.అహ్మదున్నీసా -కలిగిరి, 200మీటర్లు బి.హర్షప్రియ-వింజమూరు, బి.ప్రసన్న -కొండాపురం, పి.నవ్యశ్రీ-కలిగిరి, 400మీటర్లు ఎస్.అహ్మదున్నీసా-కలిగిరి, ఎం.చైత్ర -నందిపాడు, ఎన్.ఆశ -వింజమూరు, 800మీటర్ల పరుగుపందెంలో ఇ.లత-వింజమూరు, జె.మధుప్రియ -వింజమూరు, ఎం.పూజ-నందిపాడు, 1500మీటర్లలో ఎ.మధుప్రియ, ఇ.లత-వింజమూరు, 3వేల మీటర్ల పరుగు పందెంలో డి.లక్ష్మీరిసిన్య , ఎం.వర్షిణిలు - నందిపాడు, పి.బిందు-కలిగిరి, షాట్‌పుట్‌లో ఎస్.కె.సారీహా-ఊటుకూరు, ఎస్.కె.సోనియా-కలిగిరి, పి.శాంతిప్రియ-సోమవరప్పాడు, ఇస్క్రతోలో పి.శాంతిప్రియ -సోమవరప్పాడు, ఎస్.మనిశ్విని -జి.సి.పాళెం, జి.సుష్మ-అయ్యావారిపల్లి, అండర్17బాలికల విభాగంలో జావలిన్‌త్రోలో బి.భవ్య-వింజమూరు, ఎస్.మనిశ్విని-జి.సి.పాళెం, సి.హెచ్.దుర్గ-అయ్యావారిపల్లి, లాంగ్‌జంప్‌లో టి.ధరణి-కొండాపురం, ఎస్.కె.రుక్సానా-వింజమూరు, ఎస్.సానియా-ఊటుకూరు, హైజంప్ సూర్యభాను-వింజమూరు, ఎం.మహాలక్ష్మి-సిద్ధనకొండూరు, బి.వర్షిత-కలిగిరి, ట్రిబుల్ జంప్ విభాగంలో షేక్ రుక్సానా, షేక్ ఆస్మ, షేక్ షైరాభాను , 400మీటర్లు రిలేలో జి.హర్షప్రియ, ఎల్.సంయుక్త, ఆర్.చైత్ర-వింజమూరు కాగా టి.నవ్యశ్రీ-కలిగిరి, బి.బిందుమాధవి, ఎస్.కె.అహ్మదున్నీసా, జి.సారికలు విజేతలుగా నిలిచారు. ఈకార్యక్రమంలో ఎన్.ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, అంజయ్య, వెలుగోటి కృష్ణ, రజనీవిలాసిని, పిఇటిలు సుమలత, మాచర్ల , విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాతూరు ఉర్దూ పాఠశాల పరిశీలన



**వింజమూరు, సెప్టెంబర్23ప్రభాతవార్త:** వింజమూరులోని పాతూరు ఉర్దూ పాఠశాలను ఉర్దూ డిఐ షేక్ ఖాజామొహిద్దీన్ పరిశీలించారు. సోమవారం పాఠశాల హాజరుపట్టికను, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. లెసన్‌ప్లాన్, టీచింగ్‌డైరీలు,నోట్స్ కరెక్షన్ తదితరాలను పరిశీలించారు. ఈసందర్బంగా డిఐ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలని, వారిలోని సృజనాత్మకతను వెలికితీ యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాదర్‌బాషా, షంషుద్దీన్‌బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది నేటి నుండి

**వింజమూరు, సెప్టెంబర్23ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నుండి ప్రారంభమవుతుందని వ్యవసాయాధికారి కె.శివనాగప్రసాద్‌తెలిపారు. 24వ తేదీ వింజమూరులో ప్రారంభమై డిసెంబరు 31వ తేదీ వరకు ఈకార్యక్రమాలు జరుగుతాయన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోని రైతులకు వ్యవసాయ సాగు , మెళుకువలు , రైతులకు వ్యవసాయం ఆదాయంగా మారేలా అవగాహన కల్పిస్తామన్నారు.

## ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియాఉల్ హక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మసీదుల ఇమామ్, మౌజన్‌లకు ఇస్తున్న 15000 రూపాయిల గౌరవ వేతనం గత ఆరు నెలల నుంచి ఇవ్వడం లేదు. అందువల్ల ప్రభుత్వం వెంటనే ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం అందేటట్లు చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఎన్నికల ముందు చంద్రబాబు మసీదు మరమ్మత్తుల కోసం అదనంగా 5000 రూపాయిలు ప్రతి మసీదుకు ఇస్తామన్నారు. మరి ప్రభుత్వం ఏర్పడి 4 నెలలు అవుతున్నా ఇప్పటికీ ఒక్క మసీదుకు కూడా 5000 అందలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి మసీదుల అకౌంట్లలో నగదు జమ చేయాలి. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ అజీజ్, హాజీ మగ్దూమ్ మోహిద్దీన్, హాజీ ఎస్ఎం భాషా, మస్తాన్ బాబు, షేక్ సుభాహనీ, షఫీ ఉల్లా, రెహ్మాన్, అమీర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో వైద్య సేవలు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగాణంలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రతి సోమవారం సమస్యలు తీసుకొని జిల్లా నలుమూలల నుండి వస్తున్న అర్జీ దారుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో జిల్లా విలేకర్లు వైద్య సేవలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందించడం జరిగింది. ఈ వైద్య సేవలను విలేకర్లు సద్వినియోగం చేసుకోవడం జరిగింది.

## ప్రగతి చూపని అధికారులపై చర్యలకు వెనుకాడేదిలేదు జిల్లా కలెక్టర్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** జిల్లాలలో గృహ నిర్మాణ పురోగతి వేగవంతం చేయాలని, వారానికి కనీసం 10 శాతం ఖచ్చితమైన పురోగతి సాధించాలని, ఆ విధంగా ప్రగతి చూపని అధికారులపై చర్యలకు వెనుకాడేది లేదని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. సోమవారం సాయంత్రం వెబెక్స్ ద్వారా రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఉపాధి హామీ పనిదినాల పెంపు, పాఠశాలల్లో నాడు నేడు అభివృద్ధి పనుల పూర్తి మొదలైన అంశాలపై సబ్ కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎటువంటి కారణాలు లేకుండా అప్లికేషన్లు తిరస్కరణ చేయవద్దన్నారు. రిఓపెన్ చేసిన అర్జీలను నిశితంగా పరిశీలించాలని, సులవుగా పరిష్కారమయ్యే కేసులను తగు రీతిలో వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాలకు సంబంధించిన సమస్యలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. పంచాయితీల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం, జంగిల్ క్లియరెన్స్, చెత్త సేకరణ కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పని దినాలను బాగా పెంచాలని, హౌసింగ్ పథకంలో ఉపాధి హామీని చేపడితే రెండు విధాలుగా లబ్ధి చేకూరుతుందన్నారు. హౌసింగ్ కార్యక్రమంలో ప్రతివారం ఖచ్చితమైన పురోగతి ఉండాలన్నారు. వారానికి కనీసం 10 శాతం పురోగతి లేని మండలాల్లో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అదే విధంగా ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని బ్యాంకు మేనేజర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి లింకు డాక్యువమెంట్లు ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. ఐసిడిఎస్ పురోగతి గురించి సమీక్షిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పిల్లల ఎత్తు, బరువు వివరాలకు సాధారణ తనిఖీల్లో భాగంగా పరిశీలనకు వచ్చినప్పుడు తేడాలు ఉన్నట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వెబెక్స్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ లవన్న, జడ్పిసిఇవో కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేపాడులో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం



**దగదర్తి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు దగదర్తి మండలంలోని కాట్రేపాడు గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలనలో జరిగిన మంచి పనులను గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, ఎంపిడివో సి. హెచ్. శ్రీదేవిలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తాళ్ళూరు సుధాకర్‌నాయుడు, మోహన్‌రావు, దయాకర్, పాపాన మల్లికార్జునరెడ్డి, బి.వి.ఆర్.నాయక్ తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి 11వ వార్డులో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం



**కావలి రూరల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజలకు జరిగిన మేలు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాలతో కావలి పట్టణ 11వ వార్డులో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా జ్యోతిబాబురావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి వంద రోజుల పాలనలో చేపట్టిన మంచి కార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. 3 వేల నుండి పెన్షన్‌ను 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. వికలాంగుల పెన్షన్ 3 వేల నుండి 6 వేలకు చేయడం, 16,325 డిఎస్సీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం, అన్న క్యాంటీన్లను తెరిపించి పేద వారి తీర్చడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం తదితర కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం తదితర పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి 11వ వార్డు టిడిపి అధ్యక్షులు జ్యోతిపరుశురాం, ఏరియా వైద్యశాల డైరెక్టర్ ఆత్మకూరి నాగలక్ష్మి, టిడిపి నాయకులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, మాచర్ల, మొలతాటి మధు, మొలతాటి మనోహర్, చీకటిబాబు, ఒరుగంటి యానాదయ్య, ఆత్మకూరి బ్రహ్మయ్య, వేణు, హర్ష, దర్శి, సునీల్, విజయ్, మోడిగుంట చంటి, పాపాబత్తిన సుబ్రమణ్యం, చీకటి కళ్యాణ్, బొద్దు మాలకొండయ్య, పచ్చా పార్ధసారధి, పచ్చా మాలకొండయ్య, దాసరి మహేంద్ర, అంచిపాక క్రాంతి, అక్కిలిగుంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్‌ను 6 వేల నుండి 15 వేల రూపాయలకు పెంచాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** ఏ పని చేసుకోలేక మంచానికే పరిమితమైన దివ్యాంగుల పెన్షన్ 6 వేల నుండి 15 వేలకు పెంచాలని కావలి మునునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి మండవ వెంకట్రావు కోరారు. మండవ వెంకట్రావు దివ్యాంగులతో కలిసి కావలి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మండవ మాట్లాడుతూ దివ్యాంగుల దేవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దివ్యాంగుల పెన్షన్ 3 వేల రూపాయల నుండి 6 వేల రూపాయలు పెంచారన్నారు. ఐరీష్, ఫింగర్ ఫింట్ పడని మంచానికే పరిమితమైన దివ్యాంగులకు 15 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. దివ్యాంగులను కుటుంబ సభ్యులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. కనీసం పెన్షన్‌ను చూసి అయినా వారికి సహకరిస్తారని కావున పెన్షన్‌ను పెంచి ఆదుకోవాలన్నారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం గ్రామానికి చెందిన మర్రి చెంచురామయ్య కుమారుడు మర్రి బాలగంగాధర్ మంచానికే పరిమితమైన మానసిక వికలాంగుడని ఏ పని చేసుకోలేకపోతున్నాడని ప్రస్తుతం ఆరు వేల రూపాయలు వస్తుందని దానిని 15 వేల రూపాయలు చేసి ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు సుబ్రమణ్యం, పులి ప్రసాద్, బాలగంగాధర్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
## టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్ శర్మ



**ముత్తుకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** పేదల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని టిడిపి నాయకులు కొత్తపల్లి రమేష్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 100 రోజుల పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో 100 రోజులలో సాధించిన ప్రగతికి సంబంధించిన కరపత్రాలు గడపగడపకు పంచుతూ ప్రభుత్వం సాధించిన విజయాలు తెలిపారు. పెన్షన్లను నాలుగువేల రూపాయిలకు పెంచినట్లు తెలిపారు. మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' ఇంటింటికి కరపత్రాలు పంపిణీ



**కావలి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 29వ వార్డులో టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనలతో ఆర్యవైశ్య నేత, వార్డు ఇన్‌చార్జ్ తటవర్తి వాసు ఆధ్వర్యంలో సోమవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. వంద రోజుల ఎన్డీఏ పాలన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వార్డులో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తటవర్తి వాసు మాట్లాడారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటిస్తే నిలబెట్టుకుంటారన్నారు. ఈ వంద రోజుల పాలనలోనే ఎన్నో అద్భుతాలు సృష్టించారన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కూడా మాటిస్తే పనిచేసి చూపించగల సత్తా వుందన్నారు. కావలి చరిత్రలో ఏకైక ఎమ్మెల్యేగా దగుమాటి ప్రజల ప్రశంసలు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సురే మదన్‌మోహన్‌రెడ్డి, హరిబాబు, బట్టేపాటి అశోక్, హరికృష్ణ, జేజినాయుడు, కర్న ప్రభాకర్, తాళ్ళూరి రమణయ్య, ఎస్వీఎస్ బాబు, సచివాలయ సిబ్బంది విజయలక్ష్మి, పి.వెంకటేశ్వర్లు, ఎస్. వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇలాంటి పోటీలను నిర్వహించడం ఎంతైనా అభినందనీయం
## టిడిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి



**కావలి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** విద్యార్థుల్లోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసేందుకు మండల స్థాయిలో చిత్రలేఖనం, ఇంగ్లీషు రైమ్స్, తెలుగు పద్యాలు, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శ్రీదేవి చౌదరి దంపతులు తెలిపారు. సోమవారం ఈ పోటీలను డాక్టర్ డిఆర్ విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్‌లో వారు ప్రారంభించి మాట్లాడారు. లలిత కళలలో భాగమైన చిత్రలేఖనం, సంగీతం, నృత్యాల పోటీలు కూడా నిర్వహించడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు. విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి విద్యాదాతగా కావలి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈనాడు గ్రూపుల అధినేత రామోజీరావుకు ఈ పోటీలను అంకితం ఇవ్వడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్లు జ్యోతిశ్రీ, పిడి ప్రసాద్‌రెడ్డి, ఆర్.మాల్యాద్రిలు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా రామచంద్రయ్య, అరుణ, పి.నారాయణ, నల్లూరి లక్ష్మి ప్రశాంతిలు వ్యవహరించారు.

## వరద భాదితులకు విద్యార్ధులు,ఉపాధ్యాయులు వితరణ



**కోవూరు, సెప్టంబరు23ప్రభాతవార్త :** విజయవాడ వరద భాదితులకు తమవంతుగా ఆదుకునేందుకు కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన ప్రాధమిక ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందుకు వచ్చారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు బి. శ్రీనివాసులు, మహేంద్ర ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు కలసి రూ.10 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి పంపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాస్కర రావు, రాజేంధ్ర ప్రసాద్, శ్రీనయ్య, విజయ, ప్రసన్న వున్నారు.

## వందరోజులలో మంచి ప్రభుత్వం



**కోవూరు, సెప్టంబరు23ప్రభాతవార్త :** పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఆదరించి పట్టం కట్టారని 135 బూత్ ఇన్‌చార్జ్ టిడిపి సీనియర్ నాయకులు వెంకట్ తెలిపారు. కోవూరు పంచాయితీ పరిధిలోని సాయిబాబా గుడి ప్రాంతంలో సోమవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి సచివాలయం సిబ్బంది సహకారంతో కరపత్రాలు, స్టిక్కర్లు అంటించారు. 100 రోజులలో ప్రజలకు మెరుగైన పాలన అందించారని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుకు ఘన సన్మానం



**వరికుంటపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** విద్యా భోధనలో నూతన ఒరవడితో విద్యార్థులకు మార్గనిర్దేశకుడిగా, ఉపాధ్యాయుడిగా నిలుస్తు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన మండలంలోని తోటలచెరువుపల్లి ప్రాధమి కోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వద్దే కేశవమూర్తిని సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. స్థానిక పాఠశాలలో జరిగిన అభినందన సభలో గ్రామ టిడిని నేతలు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అవార్డు గ్రహిత వద్దే కేశవమూర్తిని శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా కేశవమూర్తి ఉద్యోగం పట్ల, చిన్నారుల పట్ల చూపుతున్న నిబద్దతను ప్రశంసించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత వద్దే కేశవమూర్తి మాట్లాడుతూ తాను ఎన్నో కష్టాలు అనుభవించి తన గురువుల సహకారంతోనే ఈనాడు ఈ స్థితిలో ఉన్నానని, ప్రతి విద్యార్థి విద్య పట్ల మక్కువతో ఉండి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమములో టిడిపి నేతలు పత్తి రవికుమార్, నూల కాశీ, మల్లికార్జున, శ్రీకాంత్, చిరంజివి, మస్తాన్, రాజశేఖర్, ఓబులేసు ఉపాధ్యాయులు కొమ్మలపాటి నారాయణరావు, సత్యనారాయణ ఉపాధ్యాయినిలు రాధ, స్వప్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి మంగళ,బుధ వారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమము

**వరికుంటపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పొలం పిలుస్తోంది అనే వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తుందని మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం మండలంలోని విరువూరు గ్రామంలో, మధ్యాహ్నం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో, బుధవారం వరికుంటపాడు గ్రామంలో, మధ్యాహ్నం రామాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కాబట్టి ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శాంభవి సహిత స్వంభూలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రం ఎలగాలమ్మ గుంట మీద వెలసియున్న శ్రీ శాంభవి సహిత స్వంభూలింగేశ్వర స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం తైలాభిషేకం, పాలాభిషేకం పూల అలంకరణ అలంకరించడంతో స్వామి వారు భక్తులకు పరమేశ్వర రూపంలో దర్శనమిచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## వార్తకు స్పందన



**విడవలూరు, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :** మండలం చౌకచర్ల పంచాయితీ దళితకాలనీలో దారి ఎన్నో ఏళ్ల నుండి కమ్ముకు పోయింది. దారి చూపించండి సార్ అనే కథనం ఆదివారం ప్రభాత వార్తలో ప్రచురించడం జరిగింది. దీంతో అధికారులు స్పందించి సోమవారం వీఆర్ఓ శ్రీనివాసులు, సర్వేయర్ మనోజ్‌లను పరిశీలించమని తహశీల్దార్ చంద్రశేఖర్ ఆదేశాలు జారీ చేశారు. పూర్తి నివేదికపై అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు.

## చెత్త నుండి అనేక లాభాలు ...ఎంపిడిఓ మల్లికార్జున



**వరికుంటపాడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** స్వచ్ఛ హీ సేవ కార్యక్రమములో భాగంగా సోమవారం చెత్త నుండి నూతన కళను తయారు చేసే క్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు, వరికుంటపాడు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వరికుంటపాడు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యాక్రమములో ఎంపిడిఓ మల్లికార్జున విద్యార్థులు చేసిన వివిధ రకాల నైపుణ్యాలను పరిశీలించారు. అలాగే వేంపాడు చెత్తనుండి సంపద తయారీ కేంద్రం వద్ద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. చెత్త ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమములో వరికుంటపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, ఈఓఆర్డి సికిందర్, వేంపాడు ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ నాయకులు అబ్బులేమ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి.సి.జీ ఇంజక్షన్ ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



**కోవూరు, సెప్టంబరు23ప్రభాతవార్త:** 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు బి.సి.జీ వ్యాక్సిన్ వేసుకోవడం ద్వారా వారిలో రోగ నిరోధక శక్తిమరింత పెరుగుతుందని జిల్లా ఎయిడ్స్, టి.బి.నివారణాధికారి డాక్టర్ ఖాదర్‌వల్లీ తెలిపారు. కోవూరు మండలంలో నిపాటురు, గుమ్మడిదిబ్బ గ్రామాలలో వున్న ఆరోగ్య ఉప కేంద్రాలను సోమ వారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జిల్లాలో వున్న 759 ఉప కేంద్రాల ద్వారా ప్రతి సోమ, గురువారాల్లో 60 సంవత్సరాలు దాటినవృద్ధులకు ఈ బిసీజీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. దీనిని వారు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఈ వ్యాక్సిన్ వేయడం జరగదన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు ఈ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించేలా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తగు చోరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఉచిత ఇసుకను అందించాలి అంటూ భవన నిర్మాణం సంఘం నిరసన




**కోవూరు, సెప్టంబరు23ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటినా నేటికి ఉచిత ఇసుక అందక భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ సంఘం జిల్లా నాయకులు ఛాన్‌బాషా పేర్కొన్నారు. కోవూరు లోని బజారు సెంటర్ నుండి తహశిల్దార్ కార్యాలయం వరకు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక సక్రమంగా దోరకక పోవడంతో కార్మికులకు పనులు లేక అనేక ఇబ్బందులకు గురైతున్నారన్నారు. కోట్లాది రూపాయిలు సంక్షేమ బోర్డులో వున్నా ఆ సంక్షేమ పధకాలు కార్మికులకు అందని ద్రాక్షాగా మారిపోయాయన్నారు. దీని దృష్టిలో పెట్టుకోని కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తమ వంతుగా సహకరించాలన్నారు. అనంతరం కోవూరు తహశిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంక్షేమ సంఘం నేతలు చిరంజీవి, హరి, ఆఫ్రోజ్, సురేష్ బాబు, శేషయ్య, కుమార్, నారాయణ రెడ్డిలు వున్నారు.

## పెంచలకోన దేవస్థానం డి.సి గా పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి



**రాపూరు, సెప్టంబరు23ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం డిప్యూటీ కమీషనర్‌గా పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డిని నియమిస్తూ రాష్ట దేవాదాయ శాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కోనలో డిప్యూటీ కమీషనర్‌గావున్న కె. విజయ సాగర్ బాబును ప్రకాశం జిల్లా మాలకోండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఇఓగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కోనకు వస్తున్న పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి గతంలో జిల్లా దేవాదాయ శాఖా సహాయక కమీషనర్‌గా జిల్లాలో విదులు నిర్వహించి వున్నారు.

## రాపూరు తహశిల్దార్‌గా పి.ఎల్.లక్ష్మీ నరసింహం

**రాపూరు, సెప్టంబరు23ప్రభాతవార్త :** రాపూరు మండల నూతన తహశిల్దార్‌గా పి.ఎల్. లక్ష్మీ నరసింహంను నియమిస్తూ జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ తహశిల్దార్‌గా పనిచేస్తున్న శ్యామసుందర్ రాజు మంచి అధికారిగా మండలంలో గుర్తింపు పోందారు. ఈయనను కలువాయి మండలానికి బదిలి చేస్తూ ఈయన స్థానంలో ప్రస్తుతం తిరుపతి కలెక్టరెట్‌లో తహశిల్దార్‌గా వున్న లక్ష్మీ నరసింహంను రాపూరుకు బదిలీ చేశారు. రాపూరు మండల డిప్యూటీ తహశిల్దార్‌గా వై.అశోక్ కుమార్ ను నియమించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సునీల్‌ను బుచ్చికి బదిలీచేసి ఆయన స్థానంలో చేజర్లలో పనిచేస్తున్న అశోక్ కుమార్‌ను రాపూరులో నియమించారు. రిసర్వే డిప్యూటీ తహశిల్దార్‌గా కోడవలూరులో పనిచేస్తున్న డి.కవితను నియమించగా ఇక్కడ రీ సర్వే డిటిగా వున్న యం.సురేఖను పోదలకూరు రీ సర్వే డిటిగా బదిలీ చేశారు. రాపూరు రెవెన్యూ కార్యలయం జూనియర్ సహాయకుడిగా నెల్లూరు కలెక్టర్‌ట్‌లో పనిచేస్తున్న అరుణ్ తేజను నియమించారు. రాపూరులో మండల రెవెన్యూ ఇనస్పెక్టర్‌గా వున్న యం.సతీష్ కుమార్‌ను తిరుపతి జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ చేయగా ఆయన స్థానంలో ఎవ్వరినీ నియమించలేదు. రాపూరులో సివిల్‌సప్లయిస్ గోడౌన్ డిటిగా వున్న డి.శాంతి స్వరూప్‌ను ఆత్మకూరు డిప్యూటీ తహశిల్దార్‌గా బదిలీ చేయగా ఆయన స్థానంలో ఎవ్వరినీ నియమించలేదు.

## రాపూరులో పెద్ద ఎత్తున వి.ఆర్.ఓల బదిలీలు

**రాపూరు, సెప్టంబరు23ప్రభాతవార్త :** రాపూరు మండలంలో పెద్ద ఎత్తున వి.ఆర్.ఓల బదిలీలు చేస్తూ జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు ఆదివారంఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో గ్రేడ్ 1 విఆర్ఓలుగా జోరేపల్లి గ్రామానికి జి. పేరయ్యను, జి. హైమావతి నిగిలకపాడుకు, ఎన్, రమాదేవి ని కంభాలపల్లికి, సిహెచ్. లక్ష్మీ నివేధితను పెనుబర్తికి, ఇ.సుబ్బయ్యను గుండవోలుకు, గ్రేడ్ 2 విఆర్ఓలలో టి. శ్రీహరిని నెల్లేపల్లికి, బి.వసంత రావును ఆధూరుపల్లికి, బి. రాజేశ్వరిని రాపూరు బిట్ 3కి, ఎస్. శివకుమార్‌ను అకలివలసకు, టి. మహేంద్రను బోజ్జనపల్లికి, నియమించారు. అలాగే ప్రస్తుతం రాపూరు బిట్ 3లో విఆర్‌గా వున్న బి. విజయమ్మను రాపూరు బిట్ 2 విఆర్ఓగా నియమించారు. రాపూరు మండలంలో జోరేపల్లి విఆర్ఓగా వున్న జనార్ధన్‌ను ఆత్మకూరులోని నెల్లూరుపాళెంకు, గిలకపాడు విఆర్ఓ పెంచలయ్యను సైదాపురం మండలం గోపవరంకు, ఆదూరుపల్లి విఆర్ఓ చెంచోబులును పోదలకూరు మండలం ఇనుకుర్తికి, నేల్లేపల్లి విఆర్ఓ వి. అంకయ్యను సైదాపురం మండల చీకవోలు గ్రామానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పౌష్టికాహార మాసోత్సవాలలో పోషకాహారంపై అవగాహన



**బుచ్చి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు జిసి అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పలు సూచనలు చేశారు. కిషోరబాలికలు, తల్లులు, గర్భవతులకు కొన్ని సూచనలు పాటిస్తు యోగా చేసుకుంటే చాలా మంచిదని వారు సూచించారు. అలాగే కిషోర బాలికలు చిన్నతన నుండే పౌష్టికాహారంపై అవగాహనతో మంచి ఆహారం తీసుకోవాలని వారు సూచించారు. పౌష్టికాహారంతో రక్తహీనత రాదని వారు సూచించారు. ప్రతి గర్భవతి ప్రభుత్వ వైద్యశాలలో డెలివిరి చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పౌష్టికాహారం తల్లులకు, గర్భవతులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు డి.సలోమి, సిహెచ్ స్వర్ణలత, బి.రాజేశ్వరీ, మహిళా పోలీస్ ఎల్.ఆమని, పాఠశాల హెచ్‌ఎం పి దొరసానమ్మ, ఎఎన్ఎం సిహెచ్ ఆగ్నేశమ్మ, ఆశా కార్యకర్త .చంద్రసేన తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు



**కోవూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు కోవూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీహరి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ రెండో తేది వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఆదేశం రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజికరణ సూపరింటెండెంట్ డాక్టర్ విజేత వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ అమృత, డాక్టర్ సమీవుద్దీన్, బిజేపి కోవూరు నియోజకవర్గ కన్వీనర్ ఇండ్ల రాఘవేంద్ర రావు, మండల బిజేపి అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సుబ్బారావు, పగడాల మురళీకృష్ణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట ఎస్సైగా నాగార్జునరెడ్డి



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట నూతన ఎస్సైగా నాగార్జునరెడ్డి సోమవారం బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు.

## నేటినుండిపొలంపిలుస్తుంది.కార్యక్రమం.

**కలిగిరి, శప్టెంబర్23, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో నేటినుండి వారానికి రెండురోజులపాటు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాదికారి సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి మంగళ ,బుదవారాల్లో పొలం పిలుస్తుంది కారయక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గ దర్శకాలను అనుసరించి ప్రతి గ్రామంలోనూ రైతులకు ఉపయోగపడేవిధంగా ఈ పొలంపిలుస్తుంది కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 8నుండి 12వరకు ఫీల్డ్ విజిట్ మద్యాహ్నం 1నుండి5వరకు8 గ్రామసభలునిర్వహించడం రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అన్నిశాఖలు(పశుసంవర్ధశాఖ, ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ, వ్యవసాయ మార్కెటింగ్‌శాఖలు) పాల్గొంటాయన్నారు. మంగళవారం మొట్టమొదటిసారిగా మండలంలోని అనంతపురం, తూర్పుగుడ్లదొన గ్రామ పంచాయితీలలో ఈకార్యక్రమం జరుగుతుందని అధికారులు, రైతులు తప్పక పాల్గొనాలని మండల ఎఓ తెలిపారు.

## యంఆర్‌పియస్ ఆద్వర్యంలో ఆశావర్కర్లు దర్నా.

**కలిగిరి, శప్టెంబర్23, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని రావులకొల్లు ఆశావర్కర్ని అక్రమంగా విధులనుండి ఆగ్రామ సర్పంచి తొలగింపచేయడంఅక్రమమంటూ యంఆర్‌పియస్ ఆద్వర్యంలో ఆశావర్కర్లు, సిఐటియు నాయకులుతో కలసి సోమవారం దర్నాకార్యక్రమం నిర్వహించారు. కెలిగిరిలోని కలిగిరమ్మ గుడినుండి, తాసిల్దారు కార్యాలయం వరకూ దరాన నిర్వహించారు. అనంతరం మండల తాసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 43వేలమంది ఆశావర్కర్లు పనిచేస్తుంటే ఈవింగా ఆశావర్కర్‌పై ఒకసర్పంచి కక్షకట్టడం మాయూనియన్ ఒప్పుకోదన్నారు. 18సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశావర్కర్ పందిటి విజయమ్మనురాజకీయంగా తొలగించడం అన్యాయమన్నారు. ఆశావర్కర్‌నువెటనే విదుల్లోకి తీసుకోవాలని లెదంటే త్వరలో కలక్టరెట్‌ను ముట్టడిస్తామన్నారు. యంఆర్‌పియస్ ఆద్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామనివారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యంఆర్‌పియస్, జిల్లా అద్యక్షుఉదయ్, అంబేద్కర్ మాదిగ ఎపి ఆశావర్కర్ జిల్లా అద్యక్షురాలుకంచుపాలటి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు 50 వేలు చెక్కు అందించిన రెయిన్‌బోస్కూల్ విద్యార్థులు



**బుచ్చి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** విజయవాడ వరదబాధితులకు బుచ్చిరెడ్డిపాళెంలోని రెయిన్‌బో స్కూల్ విద్యార్థులు 50వేల 60 రూపాయాలు చెక్కును ఎంఇఒ దిలీప్‌కుమార్‌కి, ఎంఇఒ రత్నంకి అందించారు. అపస్మా జిల్లా అద్యక్షులు నేల నూతలశ్రీదర్, రెయిన్‌బోస్కూల్ డైరక్టర్ చిట్టిబాబు విద్యార్థులతో కలిసి ఈ చెక్కును అందించారు. పాఠశాల మొత్తంలో బి.రక్షిత 5060 రూపాయాలు, అక్షిజ్‌రెడ్డి 2160 రూపాయాలు పి హరిషత 1610, హర్షవర్దన్ 2060, టి .జాయి 17వందలు, ప్రైమరీ స్టూడెంట్స్ బి శ్రీహిత 3160, వి.అఖిల్ 1550, సిహెచ్ మోక్షిత 2030, కె.మోక్షిత 1050 రూపాయాలు అందించిగా ఎంఇఒ ఈ చిన్నారులను అభినందించారు. పాఠశాడ అడ్వైజర్ కుమార్‌రెడ్డి తదితరులున్నారు.

## కలెక్టర్‌కి వరదబాధితుల సహాయం 10 వేలు అందచేసిన చెన్నయ్య



**బుచ్చి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన డాక్టర్ చీదరాల చెన్నయ్య దగదర్తి మండలంలోని నారాయణపురం పాఠశాలకు సంబందించి 4400లు విరాళంను, తన సొంత నగదు 5వేల 6వందలు మొత్తం 10 వేల రూపాయాలు జిల్లా కలెక్టర్‌కి అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో గ్రీవెన్స్‌డేలో పేరెంట్స్ కమీటి చైర్మన్ మోర్ల గోవర్దన్‌తో కలిసి ఆయన ఈ చెక్కులను అందజేశారు.

## శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్ విద్యార్థులకు బెస్ట్‌ప్రెండ్స్ అసోసియేషన్ 18 వేలు ప్రోత్సహం



**బుచ్చి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగో పాలకృష్ణయ్య స్కూల్‌లో సోమ వారం నెల్లూరు బెస్ట్‌ప్రెండ్స్ అసోసి యేషన్ వారు పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులకు చదువులు, ప్రో త్సహానికి ఆర్ధిక సహాకారాన్ని 18 వేలు రూపాయాలు అందజేశారు. దివంగత సుబ్రహ్మణ్యం ఐఏఎస్ అధికారి ఆశయసాధనలతో ఏర్పడిన బెస్ట్‌ప్రెండ్స్ అసోసియేషన్ వారు సేవాకార్యక్రమాలు చేస్తుంటారు అందులో భాగంగా గోపాలకృష్ణయ్య స్కూల్ విద్యార్థులకు సహకరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఐఏఎస్ ఆఫీసర్ డాక్టర్ పరశురాం మాట్లాడుదుతు చదువు యొక్క ఆవశ్యకతను అర్దం చేసుకొని నేతి విద్యార్ధి తరం తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కోరారు. వెంకటరమణ, రియాజ్‌బాషా, కాంతారావు, నరసింహులు ,అంకుల్ అయ్యంగారు అసోసియేషన్ బృందం పాల్గోన్నారు. ఈ సందర్భంగాపాఠశాల కం౯స్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు విద్యార్ధులను మంచి ఆశయాలతో తీర్చిదిద్దడంలో శ్రీగో పాలకృష్ణయ్య స్కూల్ ముందుంటుందని ఈ సందర్భంగా సహకరించిన అసోసియేషన్ వారికి దన్యవా దాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ, అమీర్ గిరిజ, ఉపాధ్యా యని, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## గుడ్డ సంచులు వాడండి .... పర్యావరణాన్ని కాపాడండి



**బుచ్చి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని ప్రజలు గుడ్డ సంచులు వాడాలని పర్యావరణాన్ని కాపాడాలని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. కవర్లు పర్యావరణానికి పెనుముప్పు అని ఆయన సూచించారు. మార్కెట్‌కి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరు చిన్న గుడ్డ సంచిని చేతిలో లేదా, బైకులో తీసుకొని రావాలని కవర్ల వాడకానికి స్వస్తి చెప్పాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్లు ఎక్కడబడితే అక్కడ వేస్తే డ్రైనేజిలు బ్లాక్ అవడం, మూగ జీవాలు తినడం వల్ల ఎంతో అనర్ధాలు జరుగుతాయని చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీని స్వచ్ఛ బుచ్చిరెడ్డి పాళెంగా తీర్చి దిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు గుడ్డల సంచులను వినియోగించుకోవాలని ఆయనకోరారు. దు కాణదారులు కూడా ఖాతాదారులకు గుడ్డసంచులు ఇచ్చి వారిలో అవగాహన పెంపొందించాలని ఆయన కోరారు.

## ప్రజలకు అవసరమైన పనులు త్వరితగతిన చేపట్టాలి



**దగదర్తి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త** దగదర్తి మండలంలో ప్రజలకు అవసరమైన పనులు త్వరితగతిన చేపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. సోమవారం దగదర్తి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, అధికారులతో మాలేపాటి మాట్లాడారు. అడంగల్ కాపీలలో మార్పులు, రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఎండివో లేకపోవడంతో వారితో ఫోన్‌లో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అర్హులైన పెన్షన్‌దారులకు, క్రాప్‌లోన్లు అవసరమైన వారికి తగు సహాయ సహాకారాలు అందించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని దగదర్తి మండలంలో పూర్తి స్థాయిలో నిర్వహించి, ఇది మంచి ప్రభుత్వం అనేలా దగదర్తి మండలాన్ని అధికారులు తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం దగదర్తి మండలంలోని అరుంధతీయవాడలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలు తెలియజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వడ్డిపాలెంలో ఇర్ల వెంకమ్మ అనే మహిళ అనారోగ్యంతో ఇబ్బందిపడుతుండగా ఆమె వైద్య ఖర్చులకు మాలేపాటి ఆర్ధిక సహాయం అందజేశారు. దగదర్తి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూకబ్జా దారుడు ఆక్రమించిన భూములను గిరిజనులకు పంచాలి



**సైదాపురం, సెప్టెంబర్ 23, ప్రభా తవార్త** సైదాపురం మండలంలో భూ కబ్జా దారులు ఆక్రమించిన ప్రభుత్వ భూము లకు పట్టాదారు పాస్‌పుస్తకాలు రద్దు చేసి గిరిజనులకు పంచాలని అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాల యం ఎదుట అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో గిరిజను లకు భూములు పంచాలంటూ సోమ వారం ధర్నా నిర్వహించి తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని జోగిపల్లి గ్రామంలో సర్వే నెంబరు 51/1లో 8 ఎకరాల 8 సెంట్ల భూమిని ఆక్రమించుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు అక్రమంగా పొంది ఉన్నారని, వెంటనే వాటిని రద్దు చేసి యానాదులకు భూ పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. ఇదే విషయమై పలుమార్లు అధికారులకు అర్జీలు ఇచ్చిన పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. నాయకులు పందిటి వెంకటయ్య, శీనయ్య, మమత, గడ్డం రమణమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీగా పద్మజ,ఏసీగా పి.వేణు

**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్లో విధులు నిర్వహించేందుకు డీసీపీగా కె.పద్మజ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు. ఆమె గ్రేటర్ వైజాగ్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తూ నెల్లూరుకు రానున్నారు. ఏసీపీగా పి.వేణు గతంలో నెల్లూరు కార్పొరేషన్‌లో పనిచేశారు. ఆయనను ఎన్నికల విధులలో లోకల్ అని సరెండర్ చేసుకున్నారు. ప్రస్తుతం ఆయనను యధావిదిగా అదే స్థానానికి టి.టి.సి.పి బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు.

# ప్రజలు మెచ్చేలా 100రోజుల పాలన : మంత్రి ఆనం




**ఆత్మకూరు, సెప్టెంబర్23ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధకారం చేపట్టిన ప్రజా కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ప్రజలు మెచ్చేలా సాగిందని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని 22 వార్డు పేరారెడ్డిపల్లిలో "ఇదిమంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి 100రోజుల ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రతి గడపలోను ఇది మంచి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వమంటూ మంత్రితో ఆయా కుటుంబ సభ్యులు మమేకమయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను , స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. ఈసందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఆనం మాట్లాడుతూ అధికారం చేపట్టిన వందరోజుల్లోనే తాము చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ముందుకు వచ్చిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమేనన్నారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్‌లోని అన్ని వాగ్ధానాలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా చెప్పారు. తొలి క్యాబినేట్ మీటింగ్‌లోనే నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్ణయిం తీసుకున్నారన్నారు. త్వరలో పరిక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. పింఛను మొత్తాన్ని ఒకే సారి 1000రూపాయలు పెంచి 4వేలు చేయడంతోపాటు ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చిన వెంటనే 7వేల రూపాయలు అందజేశామని, ఒకే రోజు 65. 18లక్షల మందికి ఇంటింటికి వెళ్ళి 4,408కోట్లు రూపాయలు పంపిణీ చేశామని, దేశంలోనే ఇదో తిరుగులేని సంక్షేమ చరిత్రగా మంత్రి పేర్కొన్నారు. ప్రతినెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని, ధాన్యం కొనుగోలు బకాయిలు 1674.47 కోట్లు రూపాయలు చెల్లించి అన్నదాతను ఆదుకున్నామన్నారు. అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించామని ఒక్క ఆత్మకూరులోనే గత నాలుగురోజుల్లో సుమారు 2778మంది మూడు పూటలా తృప్తిగా భోజనం చేశారన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. విజయవాడ నగరం వరదల్లో విలవిల్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి బాధితులకు అండగా నిలిచారని, తాను కూడా పదిరోజులు అక్కడే ఉండి సహాయక చర్యల్లో పాల్గొన్నానని ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఈ విధంగా ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వాన్ని తాను ఇదివరకెన్నడూ చూడలేదన్నారు. 2000కోట్ల రూపాయల డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులను కూడా గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. అయినా నిధులకు వెనకాడకుండా వరదబాధితులను ఉదారంగా ఆదుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నికల మానిఫెస్టోలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదిశగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ మధులత, మున్సిపల్‌కమీషనర్ గంగాప్రసాద్, నెల్లూరుపార్లమెంట్ టిడిపి అధ క్షులు అబ్దుల్ అజీజ్, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు రవీంద్రారెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2 కోట్ల 20 లక్షలతో కొండబిట్రగుంట చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం




**బిట్రగుంట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి త్వరలో 2 కోట్ల 20 లక్షల రూపాయలతో చుట్టూ ప్రకారాన్ని నిర్మించనున్నట్లు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన బోగోలులో సోమవారం రాత్రి వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన సందర్బంగా పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కలుయుగ దైవమైన తిరుమల క్షేత్రం పవిత్రతను పాలకులు ఏ విధంగా అపవిత్రం చేశారో అలాగే పురాతన చరిత్ర కల్గిన కొండబిట్రగుంట దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కొండబిట్రగుంట దేవస్థానంలో కుక్కలు, జంతువులు లోపల తిరిగి దేవుని పవిత్రతను, భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయనే విమర్శలు రావడంతో జిల్లాకు చెందిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయ శాఖ మంత్రి కాగానే ఆయన ద్వారా దేవస్థానం చుట్టూ ప్రకారాన్ని నిర్మించేందుకు నిధులు కోరగా వెంటనే 2 కోట్ల 20 లక్షలు నిధులు మంజూరు చేశారని వారం, పది రోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. గత పాలకుల హయాంలో మొదలు పెట్టిన తూర్పు రాజ గోపుర నిర్మాణం, కోనేరు జీర్ణోద్ధరణ పనులు అర్దాంతరంగా నిలిపివేయడంపై పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చిన వారికి దేవదాయ శాఖ ద్వారా నోటీసులు ఇప్పించడం జరిగిందన్నారు. వారి నుండి సమాధానాలు రాగానే వీటి నిర్మాణాలు ఏ విధంగా పూర్తి చేయాలనే దానిపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. బిట్రగుంటలో రైల్వే పరంగా ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణం గతిశక్తి అధికారులు నిర్ణయించిన విధంగా బోగోలు రైల్వే గేటు నుండి నేరుగా తూర్పు వైపున నిర్మించడం, మరో వైపు రైల్వే గేటు నుండి సీతమ్మ చెరువు మీదుగా నిర్మించడం జరిగితే దశాబ్దాల కాలంగా ఇబ్రహీంపేట, బోగోలు గ్రామాలలో చిరు వ్యాపారులు ఉపాధి లేకుండా తీవ్రంగా నష్టపోతారన్నారు. దీనిపై రైల్వే అధికారులు తమ స్థలాల్ని రక్షించుకుని నిర్మాణాలు చేపట్టాలని అందుకు అడ్డంకులు ఆర్‌అండ్‌బి అధికారులు తక్షణమే తొలగించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ చిరు వ్యాపారుల ఉపాధి దెబ్బతినకుండా వుండానే ఉద్దేశంతో నిలిపివేశామన్నారు. అక్టోబరు 4వ తేదిన రైల్వే, ఆర్‌అండ్‌బి అధికారులతో సమావేశం నిర్వహించి అందరికి ఆమోదయోగ్యమైన, సురక్షితంగా ప్రయాణాలు జరిగేలా నిర్మాణాలు వుంటాయని ఏ ఒక్కరు ఆందోళన చెందవద్దని ప్రజల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. భవిష్యత్‌లో కొండబిట్రగుంట దేవస్థానానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల వాహనాలు ఎల్‌సి గేటు వల్ల ఇబ్బందులు పడకుండా రానుపోను సౌలభ్యంగా వుండే బాక్స్‌టైప్ బ్రిడ్జి మంజూరు చేయించి పనులు ప్రారంభి స్తామన్నారు. సోమశిల జలాల కేటాయింపులో కావలి కాలువకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దానిని సరిదిద్దేందుకు సంగం బ్యారేజి నుండి నేరుగా కావలి కాలువ ద్వారా ఎస్వీపియం ఛానల్ తదితర సాగునీటి కాలువులకు సాగునీరు అందించి ఏడాదికి రెండు పంటలు వేసుకునేలా రైతుల కోసం తాను పోరాడుతానన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లాలోని మంత్రులతో చర్చించడం జరిగిందన్నారు. బోగోలు మండలంలో తాగునీటికి ఇబ్బందులు పడకుండా బిపిడబ్ల్యుఎస్ ద్వారా తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. తన సొంత నిధులతో రైతుల చిన్నకాలువులకు ఖర్చు చేస్తామన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గంలో రానున్న ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు ఆయన ఇంటింటికి వెళ్లి వంద రోజుల పాటు తమ ప్రభుత్వం చేసిన సేవలను కరపత్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేసి వారి అభిప్రాయాలు తెలుసు కున్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రజలతో మమేకమై కావలి నియోజకవర్గాన్ని కనకపట్నం చేస్తానన్న ఎన్నికల హామీని నెరువేరుస్తానన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధికి ఎన్ని అడ్డంకులు కల్గించినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, బోగోలు సర్పంచ్ పందిపాటి అనిత, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ప్యాట్రిక్, పార్టీ నేతలు గరిపినేని నాగరాజు, కుంచాల తిరుమలేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, మండల బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, రావి విజయ్‌కుమార్, లక్కాకుల మాధవరావు, ఎంపిడివో వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పునారవృత్తం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించండి

### -అదనపు కమిషనర్ శర్మద



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందరింలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్బంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాల పై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునారువృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునారవృత్తం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. విభాగాల వారీగా రెవెన్యూ -3, ఇంజనీరింగ్ -4, టౌన్ ప్లానింగ్ -5, పబ్లిక్ హెల్త్ -4, ఎస్టాబ్లిష్మెంట్ -1, హౌసింగ్ -4 మొత్తం 21 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల ,మేనేజర్ ఇనాయత్తుల్లా ఇతర విభిగాల అధికా రులు, సూపరింటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంగంలో శ్రీవెంకటేశ్వరస్వామి వారికి సంప్రోక్షణ



**సంగం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** తిరుమల లడ్డు ప్రసాదంలో జరిగిన అపచారంపై సంగం బస్టాండ్ సెంటర్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటానికి హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు సంప్రోక్షణ చేశారు. అత్యంత పవిత్రమైన లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం హిందువుల మనోభావలను దెబ్బతీయడమే నిని హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు అన్నారు. లడ్డు ప్రసాదంను కల్తీ చేసిటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను కలిసిన నెల్లూరు నగర కార్పొరేటర్లు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు నగరం 10వ డివిజన్ కార్పొరేటర్ కిన్నర్ ప్రేమ్ కుమార్ వారి తండ్రి కిన్నెర్ ప్రసాద్, 6వ డివిజన్ కార్పొరేటర్ మద్దినేని శ్రీధర్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాలంలో వైసిపి నుండి టిడిపిలో చేరిన వీరందరూ నగర రూరల్ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో మా వంతు సాయం అందిస్తామంటూ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి తెలిపారు. వారితో కాసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే అన్ని విధాల అండగా నిలుస్తామని వారికి భరోసా ఇచ్చారు.

## చేనేతలకు తెలుగుదేశ ప్రభుత్వం అండ





**వింజమూరు, సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** రాష్ట్రంలోని చేనేతలకు తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని బిసికాలనీలో చేనేత కార్మికుల స్థితిగతులను వారి నివాసాలకు వెళ్ళి పరిశీలించి వారు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకున్నారు. వారు నేసిన చీరలను పరిశీలించారు. ఈసందర్భంగా పలువురు చేనేత కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు వివరించారు. బారుకు 700రూపాయలు తగ్గించారని , బారు నేసేందుకు పగడాలు, కోనుబుట్టలు, పైకా జెర్రి, నిలువు జెర్రి తదితర వస్తు సామాగ్రి ధరలు పెరిగాయే కానీ తమకు గిట్టుబాటు కావడం లేదని వారు వాపోయారు. కార్మికుల పరిస్థితులను గమనించిన ప్రవీణ మాట్లాడుతూ మొన్నటి ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు తమ కుటుంబంపై న చూపిన ఆదరాభిమానాలు మరువలేనివని, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు అఖండ మెజార్టీ తెచ్చారని , మీకు ఎమ్మెల్యే సహాయ సహకారాలుంటాయన్నారు. మంగళగిరిలో ఐటి మినిస్టర్ నారా లోకేష్ చేనేత కార్మికులకు కల్పించిన సౌకర్యాలను మీకు కూడా కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, ఎంపిటిసి సభ్యురాలు యాకశిరి భవాని, వార్డు మెంబర్ వెంకటరత్నం, నాయకులు చేబ్రోలు వసంతరావ్, అల్లూరు రాణి, భోజనపు ఆనంద్, గోసు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యాలు చేసిన వ్యక్తి అరెస్టు



**ఉదయగిరి,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండగానిపల్లికి చెందిన తిరుపాల్ రెడ్డి రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద మంత్రి నారా లోకేష్ మీద అనుచిత వ్యాఖ్యాలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందని ఎస్సై ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. ఎస్సై ఇంద్రసేనా రెడ్డి ప్రత్యేకంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ మంత్రుల మీద అనుచిత వ్యాఖ్యాలు చేసిన తిరుపాల్ రెడ్డిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యల్లో భాగంగా కేసు నమోదు చేసి కోర్టుకు హాజరవడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా వాట్సప్ గ్రూప్ లలో అడ్మిన్ గా ఉన్న వ్యక్తులు ఇలాంటి సమాచారాన్ని షేర్ చేయకుండా జాగ్రత్తులు వహించాలని ఘటుగా హెచ్చరించారు. లేనిపక్షంలో వారి మీద కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు పూర్తి భాద్యత గ్రూప్ అడ్మిన్ లేనని తెలిపారు. సీఐ వెంకట్రావు సూచనల మేరకు గ్రూపులను ప్రత్యేక పరిశీలనలో ఉంచామని మీడియా మిత్రులు సహకరించాలని తెలిపారు. ప్రజలకు సమాచారిన్న చేరవేసే సాధనాలు బాధ్యతగా వ్యవహరించాలని అందుకు గ్రిప్ అడ్మిన్లు ప్రత్యేక శ్రద్ద వహించాలని తెలిపారు. చట్టం పరిధిలో ప్రతి ఒక్కరూ సమానమేనని చట్ట వ్యతిరేక కార్యక్రమాలుకు పాల్పడితే ఎవరిని ఉపేక్షించి ఉందగని ఘాటుగా హెచ్చరించారు.

## యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** కండలేరులో చేపలు పట్టుకునే యానాదులను చేపల మాఫియా ముఠా ఇబ్బందులకు గురిచేస్తుందని దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణం చర్యలు తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు చిన్న పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు నెల్లూరు కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం నేతలు రమేష్, సతీష్, మల్లికార్జున్, చెంబేటి ఉష తదితరులు పాల్గొన్నారు.